స్వయంకృతానికి:

# సానుభూతి

రచన: శివం

★

"నమస్తే"

"శ్రీ కృష్ణార్పణం."

"చిన్న మనవి."

—"గ్రహించేసేలెండి......అప్పుడే! రోజూ అనేకం..."

"పెద్దలు;-జ్ఞానులు!-చూడగానే గ్రహిస్తారు. అయినా చెప్పటం అనేదివుండే-అది నావిధి. అసలు ఆవిడ కోరిక-మీతో సలహా చెయ్యవద్దని. కాని నేను యింతకీ అట్లాంటిమనిషిని కాకపోవటం మూలాన మీతో...సలహా చేద్దామని వేంచేసే..."

"చాలా మంచిపనిచేసేరు. ఇంతకీ వచ్చిన కార్యం సెలవిచ్చేరు కానేకాదు. నుంచునే వున్నారే—కూచోండి..."

"బాగా చెప్పేరు. చల్లకొచ్చి ముంతదాయటం అనవసరం-నన్ను మీ అమ్మాయి ప్రేమించింది."

"ఎవరూ? మాఅమ్మాయా? సుశీలే? బాగానే వుంది యింకేం!"

— గొప్పగా గ్రహించేసేరు. మీ సుశీలే! నన్ను ఆమె-చక్కగా గొప్పగా ప్రేమిస్తోందిట."

"అంటే, మీకు తెలవదా?"

"అట్లా అంటే కళ్ళూ కాళ్ళూకూడా వూడి చక్కా పోతాయి. నాభావం! 'ఆమె ప్రేమిస్తోంది, నన్ను' అని అనేక ప్రేమజాబులు గొంతెత్తి పలుకుతున్నాయి అని."

"ఆపి ముండా! ప్రేమజాబులు కూడానా దీని బతుక్కి..."

"హారిహారీ! మీరు ఆమెని-నా ప్రియురాల్ని, అట్లా కర్ణకఠోరంగా నిందిస్తే-నేను విని సహించలేను. అందులోనూ, సాక్షాత్తు నా ఎదుట ఆమెని మీరిట్లా నిందించటం శోచనీయం."

"ఏమన్నావూ! దాన్ని నువ్వుకూడా ప్రేమించేవూ? ఇంకా నీలో అభివృద్ధిలోకొచ్చే లక్షణాలు


కేశకలాపం



ఆతలకట్టుపైననే మీ ముఖ సౌందర్యము యొక్క వృద్ధి క్షయములు ఆధారపడి యున్నవి. ఆ సొగసు క్షీణింపకుండ కేశవర్ధినిచే వృద్ధి చేసికొనుడు.

మంచి తలకట్టులేక హీనముగా నుండుట కంటె విచారకరమైనది మరియొకటి లేదు. నష్టపడకుండ కురులను గట్టిపరచుటలో కేశవర్ధినికన్న వేరొకటిలేదు.

అందరు సుందరులు కాక పోవచ్చును కాని సుందర వేణీభరము నందరు పొందవచ్చును. మీరు కేశములు బాగుగా యుండినవాటిని అటులనే గట్టిపరచుకొనుడు. కేశములు తక్కువగా యుండిన కేశవర్ధిని వాడి వాటిని వృద్ధిపరచుకొనుడు. కేశవర్ధిని కేశవృద్ధికే కాక కేశములకు అందమునిచ్చును.

నేడే మీ కురులకు కేశవర్ధిని వాడుడు కురులను అందముగా పెంచి బలపర్చును.

కేశవర్ధిని అ. 12. కేశవర్ధిని షాంపూ అ. 12.

ప్యాకింగు, పోస్టేజి అధికము.

**కేశవర్ధిని**

వర్తకులందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,

ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.

వున్నాయనుకొని సంతోషిస్తున్నా. ఊఁ! ఇక నేం. ఆలస్యం–నా సలహా కూడా దీనికి. యింక–త్వరగా ఏడు–ఏదో వచ్చిన పని.''

"కోపగిస్తే సెల వివ్వలేను మరి. శాంతంగా వినండి. ఆమే, నేనూ ఒకర్ని ఒకరం గాఢంగా ప్రేమించుకున్నాం..."

"ఏడవలేక పోయేరు......ఊఁ! కానియ్యి. తర్వాత?''

''గత మూడు వత్సరాల క్రితం చిగిర్చిన మా ప్రేమ నేడు మహావృక్షమయి కూచుంది. మీరు కనక మా వివాహానికి అనుజ్ఞ యివ్వకపోతే ఆ మహా వృక్షము కాస్తా వట్టి మోడయిపోగలదు. తమ ఆశీర్వచనం...''

"కవిత్వంకూడా వెలిగిస్తున్నావూ...?"

"చిత్తం. మీ అమ్మాయి చూసిన వాడిచూపులే–నా కవిత్వ జీవం. ఆనాడే కవిత్వం...అట్లా అనర్గళంగా ప్రవహించ నారంభించింది...ఇంతకీ మీ దయ యుంటే యింకా చాలా గొప్పవాణ్ణవుతా.. మీ ఆశీర్వచనం...''

''ఏమిటో పిచ్చిగాని...మంత్రాలకి చింతకాయలు రాలుతాయటోయి. పిచ్చి నాయనా! నా చిన్నతనంలో నేనూ యిట్లాగే ప్రేమించే సుశీల తల్లిని. నాకూ ఈ కళలన్నీ వున్నాయి ఆ దినాల్లో. అవుతే నేం...నరకమంటే నమ్మని నేను–ఈనాడు నరకాన్ని స్వయంగా రోజూ అనుభవిస్తున్నా... తగని గయ్యాళి...మహాచేతి దురుసు...కేవలం చండిక!"

"ఒక్క–మనవి... నేనూ ఆమె మనసారా ప్రేమించుకున్నాం."

"అదేనోయి–వచ్చిన గట్టిచిక్కు. ఇంతకీ నువ్వు...ఆమె ప్రేమబంధాల్లోంచి తప్పించుకోలేవూ?"

"ఇంపాసిబుల్, మీకు పిచ్చిగాని, మీఅమ్మాయి మొండిపట్టు, ఆచారవ–అవ్వి మీకు తెలియనివి కనకనా? అయినా మేము వేరే కాపురంవుంటాం... అత్తగారితో సంబంధం ఏమిటీ మాకు...''

"భగవాన్. నీకు అర్థంకాలేదా నువ్వున్నస్థితి. అది మూడు మూర్తులా దాని తల్లి పోలికేనోయి–బాబూ! నామాట విను...వదులుకో–ఈసంబంధం! చంపుకో నీ ప్రేమని..."

''సలహాకి ఆ జన్మాంతం కృతజ్ఞుణ్ణి. కాని నా ఆలోచనా శక్తి అన్నీ, ఏనాడో ఆమె స్వాధీనమయిపోయేయి. అవే తిరిగి తెచ్చుకొనే శక్తి నాకుంటే, అంతకన్న సౌఖ్యం మరొకటి నేను కోరను. కాని నేను శక్తి విహీనుణ్ణి–ఆమె తన ప్రేమచేత నన్ను వుత్త కీలుబొమ్మని చేసేసింది...''

"ఇక నేచెప్పే దేముంది...మరి వెళ్లిరా..."

''థాంక్సు! మరి మీ ఆశీర్వచనం..."

"ఆశీర్వచనాలా: నీలాంటి యువకులకీ–నీకూ, నేను యీ ఆంధ్రదేశము పక్షాన సానుభూతి మాత్రం చూపుతున్నా–నేను చెయ్యగలిగినది మాత్రం సానుభూతితో యీ అరకప్పు కాఫీ యివ్వటమే! స్వీకరించు–నాయనా స్వీకరించు–''

"నమోనమః."


ఆభరణములే మీభాగ్యం

నాణ్యమైన పనితనము! సరసమైన ధర!!





నమ్మకమైన వెండి, బంగారు నగల

వర్తకులు

(Wholesale & Retail)

జి. నంబెరుమాళ్లు శెట్టి,

స. ర. చక్రపాణి నాయుడు & కో

40-41, చైనాబజారు రోడ్, మద్రాసు.

Phone: 2135 Tel : Silverware

(బయటూరి ఆర్డర్లు వెంటనే గమనింపబడును.)